# వార్తలు @
## ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

ఫిబ్రవరి 2019

## సమావేశాలు, సదస్సులు & నిరంతర వైద్య విద్య (సిఎంఈ)

ఎల్విపిఇఐ సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ మరియు ఎంఐటి-ఇండియా స్పాన్సర్‌షిప్‌తో ఎంఐటి (మాస్సచుసెట్స్) మరియు ఎల్విపిఇఐ జనవరి 17-19 తేదీలలో హైదరాబాద్‌లో హ్యూమనిస్టిక్ కో-డిజైన్ ఫర్ ది విజువల్లీ ఇంపెయిర్డ్ అనే అంశంపై ఒక వర్క్‌షాప్ నిర్వహించారు. ఎల్విపిఇఐ సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ మరియు ఇన్‌స్టిట్యూట్ ఫర్ విజన్ రీహాబిలిటేషన్ బృందాలతోపాటు వైకల్యాలున్న వారికి సహాయపడే కంప్యుటేషనల్ పదార్థాల విజ్ఞాన శాస్త్రం, మానవ కేంద్రీకృత రూపకల్పన మరియు ఇంజనీరింగ్ సాంకేతికాలలో ఎంఐటి అధ్యాపకులు మరియు పరిశోధనా శాస్త్రజ్ఞులు డా క్రైలె కీనె పాల్గొన్నవారి మార్గదర్శకత్వం చేసారు. ఈ వర్క్‌షాప్ ఎంఐటి (మాస్సచుసెట్స్) బృందం వార్షిక ఎంఐటి-ఇండియా కార్యక్రమంలో భాగం.





వ్యవస్థలో కొత్తగా చేరిన ఫెల్లోలకు 'వ్యక్తిగత కుశలత' అంశంపై ఒక వర్క్‌షాప్ జనవరి 10వ తేదీన కిస్మత్‌పూర్ ప్రాంగణంలో నిర్వహించబడింది.



## కార్యక్రమాలు, అతిథులు & వార్తలు





'ఈజ్ ది ట్రైబల్ సొసైటీ ఆఫ్ ఒడిషా ఆన్ ఎ ట్రాన్స్‌ఫర్మేటివ్ మోడ్' అంశంపై తొమ్మిదవ బిజయానంద పట్నాయక్ స్మారక ఉపన్యాసాన్ని ఎస్సిఎస్టిఆర్టిఐ ప్రత్యేక కార్యదర్శి మరియు డైరెక్టర్, మరియు ఒడిషా ప్రభుత్వ గిరిజన సలహాదారు ప్రొఫెసర్ అఖిల బిహారీ వోటా వెలువరించారు. జనవరి 16వ తేదీన జరిగిన ఈ ఆహ్వానిత ఉపన్యాసం మిథు తుల్సి ఛన్రాయ్ ప్రాంగణం 13వ స్థాపనా దినోత్సవ చిహ్నితమయింది.

## గౌరవాలు & పురస్కారాలు

ప్రొఫెసర్ డి బాలసుబ్రమనియన్ ఇటలీ ట్రిఎస్టేలోని ది వరల్డ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ (ట్వాస్)కు 2019-2021 కాలానికి ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

అనిల్ కె మండల్ లండన్‌లో జనవరి 25వ తేదీన జరిగిన యూకే పీడియాట్రిక్ గ్లకోమా సొసైటీ (యూకెపిజిఎస్) వార్షిక సమావేశంలో నోయెల్ రైస్ ఉపన్యాసాన్ని వెలువరించారు. ఆయన ఉపన్యాస శీర్షిక 'కాంజినిటల్ గ్లకోమా: ఎ మల్టీడైమెన్షనల్ పర్స్పెక్టివ్'.

లూయిూ బ్రెయిలీ 210వ జన్మదిన వార్షికోత్సవ సందర్భంగా ఎల్విపిఇఐ ఇన్‌స్టిట్యూట్ ఫర్ విజన్ రిహాబిలిటేషన్‌కు చెందిన ఐశ్వర్యా పిళ్ళై నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ది బ్లైండ్‌చే 'యంగ్ అఛీవర్' పురస్కారంతో సన్మానించబడ్డారు.



ఆఫ్తల్మాలజీ రెసిడెంట్ శాశ్వతి మోహన్ కోయంబత్తూరులో జనవరి 5-6 తేదీలలో నిర్వహించబడిన ఎరుడియో 2018 అలెర్జెన్ క్విజ్ పోటీలో మూడవ బహుమానాన్ని గెలుచుకున్నారు. ఇది మార్చి 2019లో జరగబోయే 34వ ఏషియాపసిఫిక్ అకాడమీ ఆఫ్ ఆఫ్తల్మాలజీ కాంగ్రెస్ (ఎపిఎవో)లో పాల్గొనడానికి బాంకాక్‌కు పూర్తి ప్రాయోజిత పర్యటనకు ఆమెను అర్హులను చేస్తుంది.

